

# యేసు ఎవరు?

ఇ. సురేష్ థామస్

WORD UNPACKED

YouTube : WORD UNPACKED

Instagram : WORD UNPACKED

LIKE SHARE SUBSCRIBE

www.whoisjesus.faith

# యేసు

## ఎవరు?



ఇ. సురేష్ థామస్

WORD UNPACKED

# విషయసూచిక


పరిచయం : యేసు ఎవరు? ........ 1

అధ్యాయం 1 : ఆయన జననం మరియు జననపూర్వ అస్తిత్వం ........ 3

అధ్యాయం 2 : ఆయన పాపరహిత జీవితం ........ 25

అధ్యాయం 3 : ఆయన బోధలు ........ 37

అధ్యాయం 4 : ఆయన అద్భుతకార్యాలు ........ 53

అధ్యాయం 5 : ఆయన మరణం ........ 77

అధ్యాయం 6 : ఆయన పునరుత్థానం ........ 95

అధ్యాయం 7 : ఆయన రెండవ రాకడ ........ 109

పరిసమాప్తి : నా స్పందన ........ 127

## పరిచయం

# యేసు ఎవరు?

జగత్‌సృష్టి జరిగినప్పటి సంభవాలనుండి యుగాంతంలో జరగబోయే సంభవాలవరకు లిఖించిన చారిత్రక గ్రంథం బైబిల్.

బైబిల్ లోని తొలి పుస్తకమైన **ఆదికాండము**, "*ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను*" అనే ప్రకటనతో ప్రారంభమవుతుంది. దేవుడు నిత్యుడు, సర్వశక్తిమంతుడు, సర్వాంతర్యామి, మరియు సర్వజ్ఞుడు. ఆయన తన నోటి మాటచేత సమస్తాన్నీ సృష్టించాడు.

మన చుట్టూ మనం చూస్తున్న వాటిని దేవుడెలా సృష్టించాడో కూడా మనం చదువుతాం. ఆయన వృక్షజాలాన్ని, జలచరాల్ని, పశువుల్ని, మృగాల్ని, ఆకాశపక్షుల్ని, భూమ్మీద ఉన్న సకల ప్రాణకోటిని సృష్టించాడు. **ఆదికాండము** ఈ సృష్టివృత్తాంతాన్ని తెలియజేస్తోంది. సృష్టికర్తా ప్రభువూ అయిన దేవుడు మానవుడిని సృష్టించడానికి పూర్వమే మానవ మనుగడకు అవసరమైనవాటినన్నీ సృష్టించాడు. ఆయన తన పోలికలో పురుషుడిని స్త్రీని సృష్టించి వారిని ఏదెను అనే తోటలో ఉంచాడు. ఆయన వారిని ఆశీర్వదించాడు, వారు ఫలించి అభివృద్ధి చెందాలని చెప్పాడు. దేవుని సృష్టిలోని జీవసమూహమంతటినీ ఏలుబడి చేయాలని, ఏదెను తోటను సేద్యపరచాలని, పరిరక్షించాలని ఆయన వారికి చెప్పాడు.

తోటలోని ఏ వృక్షఫలాలనైనా వారు నిరభ్యంతరంగా తినవచ్చు, అయితే "మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షఫలములను" తినకూడదు, ఇవి వారికి నిషిద్ధం. ఈ వృక్ష ఫలాల్ని తిన్నట్లయితే వచ్చే పర్యవసానం (దుష్ఫలితం) గురించి ఆయన వారిని హెచ్చరించాడు.

వారు ఆ ఫలాల్ని తినిన రోజున వారు చనిపోతారని దేవుడు వారికి చెప్పాడు. ఒకప్పుడు దేవదూతగా ఉండి పదవీభ్రష్టుడైన సాతాను సర్పం రూపంలో వచ్చి హవ్వను మోసపుచ్చాడు, హవ్వ శోధనకు గురైంది. ఆమె ఆ వృక్షఫలాల్ని తిని, కొన్నిటిని తన భర్త ఆదాముకు కూడా ఇచ్చింది.

ఈ అవిధేయత ఫలితంగా మరణం వచ్చింది, బైబిల్ ఈ అవిధేయతనే "పాపం" అని చెబ్తోంది. మరణం అంటే దేవునినుండి ఎడబాటు; ఇదీ, దీనితోబాటు భౌతిక మరణం మానవజాతి అంతటికీ విస్తరించాయి. పాపం ఈ ఘోరపరిణామాల్ని తెచ్చింది. అయితే దేవుడు రక్షకుడిని వాగ్దానం చేశాడు.

"నీకును స్త్రీకిని నీ సంతానమునకును ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను; అది నిన్ను తలమీద కొట్టును; నీవు దానిని మడిమెమీద కొట్టుదువు" (ఆది 3:15) అని దేవుడు సర్పంతో చెప్పాడు. మెస్సీయ (అభిషిక్తుడు) స్త్రీ సంతానంగా జన్మించనున్నాడని, సర్పం తలను ఆయన చితకద్రొక్కనున్నాడని ఈ వచన భావం. అంటే, ఆయన సాతానును, మనిషిని పతనంచేయడంద్వారా సాతాను సాధించినదానినంతటినీ నాశనం చేస్తాడని అర్థం.

"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను, కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" (యోహాను 3:16) అని బైబిల్ తెలియజేస్తోంది. ఈ దేవుడే అమర్త్యతంలో తండ్రినైన దేవుడుగా, కుమారుడైన దేవుడిగా పరిశుద్ధాత్మయైన దేవుడిగా మూడు మూర్తిత్వాల్ని కలిగి ఉన్నాడని బైబిల్ వెల్లడిచేస్తోంది. యేసు, దేవుని కుమారుడు, 2000 సంవత్సరాల పూర్వం ఇశ్రాయేలు దేశంలో జన్మించాడు.

అనేకులు యేసు క్రీస్తు నిరుపమానతను (అసదృశ్యత, సాటిలేని తనం) పరిశీలించే ప్రయత్నాలు చేశారు, ఆయన జీవితంమీద అసంఖ్యాకమైన గ్రంథాల్ని వ్రాయడం జరిగింది. బైబిల్ యేసు గురించి అనేక వాస్తవాంశాల్ని ధృవీకరించి చెబ్తోంది, ఆయన జీవితం మరణం పునరుత్థానం అన్నిటికీ బైబిల్ రుజువుల్ని చూపిస్తోంది. మనం వీటిని విస్మరించడానికి, తేలిగ్గా కొట్టిపడేయడానికి వీల్లేదు. యేసు క్రీస్తు ఎవరు, ఆయన ఏం చేశాడు అనే అంశాల గురించి ప్రామాణికమైన అవగాహన మన భవితవ్యాన్ని మార్చివేస్తుంది.

పరిశుద్ధ లేఖనాల్ని మీరు స్వయంగా పరిశీలించగలిగేలా చేయడం, మీరు నిశ్చయపూర్వకమైన పరిష్కారాన్ని కనుగొనేలా చేయడం ఈ అధ్యయనంయొక్క లక్ష్యం.

మనంతట మనమే సత్యశోధన చేయవలసి ఉన్నాం, సత్యం మనల్ని స్వతంత్రుల్ని చేస్తుంది.

*అధ్యాయం 1*

# ఆయన జననం మరియు జననపూర్వ అస్తిత్వం

ఈ గ్రహంమీద కోటానుకోట్ల మానవులు జన్మించారు, మరణించారు. ఒక మనిషి జన్మను నిరుపమానమైనదిగా (సాటిలేనిదిగా) చేసేదేమి? ఏ మనిషైనా తన జనన సమయాన్ని, జనన స్థలాన్ని, జన్మించబోయే వంశాన్ని నిర్ణయించుకోగలరా? ఈ అధ్యాయంలో మనం యేసు క్రీస్తు జననాన్ని, ఆయన జననపూర్వ అస్తిత్వాన్ని, ఆయనకు మనందరికి మధ్య ఉన్న ఏ వ్యత్యాసాలగురించి బైబిల్ ప్రకటనపూర్వకంగా తెలియజేస్తున్నదో వాటిగురించి పరిశోధన చేద్దాం.

**నిశితదృష్టి :** *యేసు పుట్టుకకు 700 సంవత్సరాల పూర్వం వ్రాయబడిన యెషయా గ్రంథం ప్రాచీన యూదు లేఖనాల్లో ఒకటి. ఈ గ్రంథంలో ప్రవక్త అయిన యెషయా రానున్న మెస్సీయా జననంగురించి జీవితంగురించి మరణంగురించి భూస్థాపనం గురించి, మరియు పునరుత్థానంగురించి ముందుగానే చెప్పాడు.*

**పరిశోధించండి :**

యెషయా 7:14 మరియు 9:6-7 వచనాలు చదవండి.

- **శిశువు** మరియు **కుమారుడు** వంటి పదాలతో సహా **రానున్న మెస్సీయాకు** సంబంధించిన రిఫరెన్సులన్నిటికి సిలువ గుర్తు పెట్టండి: †

మనం నిదానంగా చదువుతూ మౌలిక పదాలమీద దృష్టి కేంద్రీకరించడానికి ఇలా బైబిల్ వాక్యభాగాన్ని ప్రత్యేకంగా గుర్తించడం మనకు సహాయపడుతుంది.

**యెషయా 7:14**

14 “కాబట్టి ప్రభువు తానే యొక సూచన మీకు చూపును. ఆలకించుడి, కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలు అను పేరుపెట్టును.” (గమనిక: ఇమ్మానుయేలు అనగా “దేవుడు మనకు తోడుగా ఉన్నాడు” అని అర్థం.)

**యెషయా 9:6-7**

6 *ఏలయనగా మనకు శిశువు పుట్టెను మనకు కుమారుడు అనుగ్రహింపబడెను*
*ఆయన భుజముమీద రాజ్యభారముండును. ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త*
*బలవంతుడైన దేవుడు నిత్యుడగు తండ్రి సమాధానకర్తయగు అధిపతి అని అతనికి*
*పేరుపెట్టబడును.*

7 *ఇది మొదలుకొని మితిలేకుండ దానికి వృద్ధియు క్షేమమును కలుగునట్లు*
*సర్వకాలము దావీదు సింహాసనమును రాజ్యమును నియమించును*
*న్యాయమువలనను నీతివలనను రాజ్యమును స్థిరపరచుటకు అతడు*
*సింహాసనాసీనుడై రాజ్యపరిపాలన చేయును. సైన్యముల కధిపతియగు యెహోవా*
*ఆసక్తికలిగి దీనిని నెరవేర్చును.*

యెషయా 9:6-7 వచనాల్ని మళ్లీ చదివి ఈ సారి ...

- **రాజ్యపరిపాలన, సింహాసనము, రాజ్యము** అనే పదాలకు వాటి సర్వనామాలకు కిరీటం గుర్తు గీయండి.
- కాలానికి సంబంధించి **మొదలుకొని, మితిలేకుండ, సర్వకాలము** అనే పదాల చుట్టూ వృత్తం గీయండి.

**మీరు స్వంతంగా మననం చేసి లేదా బృందంలో చర్చించి, అప్పుడు ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

- కన్యకు జన్మించబోయే కుమారుడికి ఏ పేర్లు ఏ బిరుదులు ఇవ్వబడ్డాయి?

- యెషయా 9వ అధ్యాయంలో ఆయన రాజ్యపరిపాలనయొక్క మరియు రాజ్యంయొక్క లక్షణాల్ని వర్ణించడానికి ఏ యే పదాలు వాడబడ్డాయి?

- ఎలా ఇది నెరవేరనుంది?



**పరిశోధించండి :**

యేసు పూర్వికుడైన దావీదు రాజుకు, దేవుడు అతని రాజ్యాన్ని నిత్యం నిలిచి ఉండే రాజ్యంగా చేస్తానని వాగ్దానం చేశాడు (2 సమూయేలు 7:12-17).

యెషయా గ్రంథంలో మనం చదివినదాని ప్రకారం, కన్యకు జన్మించబోయే మెస్సీయా దావీదు రాజ్యాన్ని శాశ్వతంగా పరిపాలించనున్నాడు.

ఇప్పుడు మనం ఆ ప్రవచనం నెరవేర్పుగురించి చదువుదాం. మరియ అనే కన్యకు యేసు జన్మించాడు. క్రొత్త నిబంధనలోని సువార్త రచయితల్లో ఒకరైన లూకా ఈ వృత్తాంతాన్ని గ్రంథస్థం చేశాడు.

మనమిప్పుడు లూకా 1:26-35; 2:1-11 వచనాలు చదువుదాం.

- **యేసుకు** సంబంధించిన అన్ని రిఫరెన్సులకు, **కుమారుని, శిశువు పరిశుద్ధుడై, తొలిచూలు కుమారుని, రక్షకుడు, ప్రభువైన క్రీస్తు** అనే పదాలకు సహా సిలువ గుర్తు గీయండి. †

**లూకా 1:26-35**

26 ఆరవ నెలలో గబ్రియేలు అను దూత గలిలయలోని నజరేతు అను ఊరిలో

27 దావీదు వంశస్థుడైన యోసేపు అను ఒక పురుషునికి ప్రధానము చేయబడిన కన్యక యొద్దకు దేవునిచేత పంపబడెను. ఆ కన్యక పేరు మరియ.

28 ఆ దూత లోపలికి వచ్చి ఆమెను చూచి, “దయాప్రాప్తురాలా నీకు శుభము; **ప్రభువు** నీకు తోడైయున్నాడు” అని చెప్పెను.

29-30 ఆమె ఆ మాటకు బహుగా తొందరపడి, ఈ శుభవచనమేమిటో అని ఆలోచించుకొనుచుండగా దూత, “మరియా, భయపడకుము; దేవునివలన నీవు కృప పొందితివి.

31 ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుని కని ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు;

32 ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడనబడును; **ప్రభువైన** దేవుడు ఆయన తండ్రియైన దావీదు సింహాసనమును ఆయన కిచ్చును.

33 ఆయన యాకోబు వంశస్థులను యుగయుగములు ఏలును; ఆయన రాజ్యము అంతములేనిదై యుండును" అని ఆమెతో చెప్పెను.

34 అందుకు మరియ, "నేను పురుషుని ఎరుగనిదాననే; ఇదేలాగు జరుగును" అని దూతతో అనగా

35 దూత, "పరిశుద్ధాత్మ నీమీదికి వచ్చును; సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును."

**లూకా 2:1-11**

1 ఆ దినములలో సర్వలోకమునకు ప్రజాసంఖ్య వ్రాయవలెనని కైసరు ఔగుస్తువలన ఆజ్ఞ ఆయెను.

2 ఇది కురేనియ సిరియ దేశమునకు అధిపతియై యున్నప్పుడు జరిగిన మొదటి ప్రజాసంఖ్య.

3 అందరును ఆ ప్రజాసంఖ్యలో వ్రాయబడుటకు తమ తమ పట్టణములకు వెళ్లిరి.

4-5 యోసేపు దావీదు వంశములోను గోత్రములోను పుట్టినవాడు గనుక, తనకు భార్యగా ప్రధానము చేయబడి గర్భవతియై యుండిన మరియతో కూడ ఆ సంఖ్యలో వ్రాయబడుటకు గలిలయలోని నజరేతునుండి యూదయలోని బేత్లెహేమనబడిన దావీదు ఊరికి వెళ్లెను.

6 వారక్కడ ఉన్నప్పుడు ఆమె ప్రసవదినములు నిండెను గనుక

7 తన తొలిచూలు కుమారుని కని, పొత్తిగుడ్డలతో చుట్టి, సత్రములో వారికి స్థలము లేనందున ఆయనను పశువుల తొట్టిలో పరుండబెట్టెను.

8 ఆ దేశములో కొందరు గొఱ్ఱెల కాపరులు పొలములో ఉండి రాత్రివేళ తమ మందను కాచుకొనుచుండగా

9 **ప్రభువు** దూత వారియొద్దకు వచ్చి నిలిచెను; **ప్రభువు** మహిమ వారిచుట్టు ప్రకాశించినందున, వారు మిక్కిలి భయపడిరి.

10 అయితే ఆ దూత -భయపడకుడి; ఇదిగో ప్రజలందరికిని కలుగబోవు మహాసంతోషకరమైన సువర్తమానము నేను మీకు తెలియజేయుచున్నాను;

11 దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీకొరకు పుట్టియున్నాడు; ఈయన ప్రభువైన క్రీస్తు.

**లూకా 1:26-35; 2:1-11 వచనాల్ని మళ్లీ చదివి ఈ సారి ...**

- **సింహాసనము**, **ఏలును**, **రాజ్యము** అనే పదాలకు వాటి కిరీటం గుర్తు పెట్టండి. 

- (కాలానికి) సంబంధించి **యుగయుగములు**, **అంతములేనిదై** అనే పదాల చుట్టూ వృత్తం గీయండి.

**మీరు స్వంతంగా మననం చేసి లేదా బృందంలో చర్చించి, అప్పుడు ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

- యేసుకు సంబంధించిన పదాలకు గుర్తుపెట్టడంద్వారా, వాటిని పరిశీలించడంద్వారా ఏం నేర్చుకున్నారు?

- ఆయన రాజ్యంయొక్క పరిధి గురించి మీరు ఏం నేర్చుకున్నారు? కాలానికి సంబంధించిన రిఫరెన్సుల్ని ఏకాగ్రతతో పరిశీలించండి.

- లూకా 1:34 ప్రకారం, మరియ ఏ విషయంలో కలతచెందింది? ఆమె కలతచెందిన విషయానికి దూత ఏం జవాబు చెప్పాడు?

- మనతో పోల్చినప్పుడు యేసు ఏ యే విధాలుగా ప్రత్యేకమైనవాడుగా ఉన్నాడు?

- ఇంతకు ముందు మీరు చదివిన యెషయా 7:14 మరియు 9:6-7 వచనాల్లోని ప్రవచనాల  నెరవేర్పును గమనించండి. ఏ ప్రవచనాలు నెరవేరాయి? ఇంకా ఏవి నెరవేరవలసి ఉన్నాయి?



ఈ మెస్సీయా గురించి లేఖనం ఏం చెబుతున్నదో ఇంకా చదువుదాం.

**పరిశోధించండి :**

యోహాను 1:1-3, 14-17; కొలొస్స 1:13-17 వచనాలు చదివి ...

- యేసుకు సంబంధించి **వాక్యము**, **అద్వితీయ**, **కుమారుని** అనే అన్ని పదాలకు సిలువ గుర్తు పెట్టండి: †
- (కాలానికి) సంబంధించి **ఆది**, **వెనుక**, **ఆదిసంభూతుడై**, **ముందుగా** అనే పదాల చుట్టూ వృత్తం గుర్తు గీయండి.

**యోహాను 1:1-3, 14-17**

**1** ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను.

2 ఆయన ఆదియందు దేవునియొద్ద ఉండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను,

3 కలిగియున్నదేదియు ఆయన లేకుండ కలుగలేదు.

**14** ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్యసంపూర్ణుడుగా మన మధ్య నివసించెను; తండ్రియైన కలిగిన అద్వితీయ కుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి.

15 యోహాను ఆయననుగూర్చి సాక్ష్యమిచ్చుచు, " 'నావెనుక వచ్చువాడు నాకంటె ప్రముఖుడు గనుక ఆయన నాకంటె ముందటివాడాయెను' అనియు, నేను చెప్పినవాడు ఈయనే" అనియు ఎలుగెత్తి చెప్పెను.

16 ఆయన పరిపూర్ణతలోనుండి మనమందరము కృప వెంబడి కృపను పొందితిమి.

17 ధర్మశాస్త్రము మోషే ద్వారా అనుగ్రహింపబడెను; కృపయు సత్యమును యేసు క్రీస్తు ద్వారా కలిగెను.

**కొలొస్స 1:13-17**

13 ఆయన మనలను అంధకారసంబంధమైన అధికారములోనుండి విడుదలచేసి,
తాను ప్రేమించిన తన కుమారునియొక్క రాజ్యనివాసులనుగా చేసెను.

14 ఆ కుమారునియందు మనకు విమోచనము, అనగా పాపక్షమాపణ
కలుగుచున్నది.

**15** ఆయన అదృశ్యదేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆదిసంభూతుడై యున్నాడు.

16 ఏలయనగా ఆకాశమందున్నవియు భూమియందున్నవియు, దృశ్యమైనవిగాని,
అదృశ్యమైనవిగాని, అవి సింహాసనములైనను ప్రభుత్వములైనను ప్రధానులైనను
అధికారములైనను, సర్వమును ఆయనయందు సృజింపబడెను, సర్వమును
ఆయనద్వారాను ఆయననుబట్టియు సృజింపబడెను.

17 ఆయన అన్నిటికంటె ముందుగా ఉన్నవాడు; ఆయనే సమస్తమునకు
ఆధారభూతుడు.

**మీరు స్వంతంగా మననం చేసి లేదా బృందంలో చర్చించి, అప్పుడు ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

- యేసుకు సంబంధించిన పదాలకు గుర్తుపెట్టడంద్వారా ఏం నేర్చుకున్నారు?

- యోహాను 1:3 ప్రకారం, సమస్తాన్ని సృష్టించినదెవరు?

- “ఆ వాక్యము శరీరధారియై ... మన మధ్య నివసించెను” అని మనం యోహాను 1:14 వచనంలో చదువుకున్నాం. ఇది ఎవరిని సూచిస్తోంది?

- అదృశ్యదేవుని స్వరూపి ఎవరు?

- ఆకాశంలో ఉన్నవి భూమ్మీద ఉన్నవి ఎలా సృష్టించబడ్డాయి? ఎందుకు సృష్టించబడ్డాయి?

- కొలొస్స 1:17 ప్రకారం, సమస్తానికి ఆధారమైనవాడు ఎవరు?

**నిశితదృష్టి :** *"ఆదిసంభూతుడు" అంటే "మొదట సృష్టించబడినవాడు" అని కాదు. యేసు మానవ స్వభావాన్ని కలిగి ఉన్నాడు, ఆయనలోని దేవస్వభావం సృష్టించబడినది కాదు; యోహాను చెప్పినట్టుగా ఆయనలోని దేవస్వభావం "ఆదియందు", "దేవునియొద్ద", "దేవుడై" ఉండడం జరిగింది.*

తదుపరి సంఘటన యేసు యూదులతో మాట్లాడిన సందర్భం. యూదుల పితరుడైన అబ్రాహాము యేసు జన్మించడానికి సుమారు రెండువేల సంవత్సరాల పూర్వం జీవించినవాడు.

**పరిశోధించండి :**

యోహాను 8:54-59 వచనాలు చదివి ...

- అబ్రాహాముకు సంబంధించిన ప్రతి రిఫరెన్సుపైన "అ" వ్రాయండి.
- సర్వనామాలతో సహా, **యేసుకు** సంబంధించిన రిఫరెన్సులన్నిటికి సిలువ గుర్తు పెట్టండి: †

**యోహాను 8:54-59**

**54** అందుకు యేసు, "నన్ను నేనే మహిమపరచుకొనినయెడల నా మహిమ వట్టిది; 'మా దేవుడు' అని మీరెవరినిగూర్చి చెప్పుదురో ఆ నా తండ్రియే నన్ను మహిమపర్చుచున్నాడు.

55 మీరు ఆయనను ఎరుగరు, నేనాయనను ఎరుగుదును; ఆయనను ఎరుగనని నేను చెప్పినయెడల మీవలె నేనును అబద్ధికుడనైయుందును గాని, నేనాయనను ఎరుగుదును, ఆయన మాట గైకొనుచున్నాను.

56 మీ తండ్రియైన అబ్రాహాము నా దినము చూతునని మిగుల ఆనందించెను; అది చూచి సతోషించెను" అనెను.

57 అందుకు యూదులు, "నీకింకను ఏబది సంవత్సములైన లేవే, నీవు అబ్రాహామును చూచితివా" అని ఆయనతో చెప్పగా,

58 యేసు, "అబ్రాహాము పుట్టకమునుపే నేను ఉన్నానని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" అనెను.

59 కాబట్టి వారు ఆయనమీద రువ్వుటకు రాళ్లు ఎత్తిరి గాని యేసు దాగి దేవాలయములోనుండి బయటికి వెళ్లిపోయెను.

**నిశితదృష్టి :** *దేవుడు మండుతున్న పొద దగ్గర మోషేకు తనను తాను పరిచయం చేసుకున్నప్పుడు ఆయన తనగురించి "నేను ఉన్నవాడను" అనే పదాన్ని పయోగించాడు. యేసు క్రీస్తుకు పూర్వం సుమారు 1400 సంవత్సరాల క్రితం జీవించిన మోషే ఇశ్రాయేలీయుల్ని ఐగుప్తు బానిసత్వంనుండి విడిపించడానికి దేవునిచేత వాడబడ్డాడు. యేసు తనగురించి "నేనే" అని చెప్పడంద్వారా తనను తాను మండుతున్న పొదలో మోషేకు ప్రత్యక్షమైన దేవునితో తాదాత్మ్యం చేసుకున్నాడు.*

**మీరు స్వంతంగా మననం చేసి లేదా బృందంలో చర్చించి, అప్పుడు ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

- ఈ వచనాల్లో యేసు ఏ వాస్తవాంశాల్ని చెబుతున్నాడు? ఆయన తన గురించి ఏం వెల్లడిచేస్తున్నాడు?

- యేసు చెబుతున్న వాస్తవాంశాలకు యూదులెలా అభ్యంతరం చెప్పారు?

- వారి అభ్యంతరానికి యేసు ఎలా ప్రతిస్పందించాడు?

- వ.59 ప్రకారం, "ఆయనమీద రువ్వుటకు రాళ్లు" ఎత్తడానికి యూదులెందుకు ప్రేరేపించబడ్డారని మీరనుకుంటున్నారు?



**పరిశోధించండి :**

హెబ్రీ 1:1-3, 10-12 వచనాలు చదివి ...

- **కుమారుని**, **ప్రభువా** అనే పదాలతో సహా **యేసుకు** సంబంధించిన రిఫరెన్సులన్నిటికి సిలువ గుర్తు పెట్టండి: †
- సర్వనామాలతో సహా, తండ్రియైన **దేవునికి** సంబంధించిన ప్రతి రిఫరెన్సుకు త్రికోణం గుర్తు పెట్టండి:

**హెబ్రీ 1:1-3, 10-12**

**1** పూర్వకాలమందు నానాసమయములలోను నానావిధములుగాను ప్రవక్తలద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు

2 ఈ దినముల అంతమందు కుమారునిద్వారా మనతో మాటలాడెను. ఆయన ఆ కుమారుని సమస్తమునకును వారసునిగా నియమించెను. ఆయనద్వారా ప్రపంచములను నిర్మించెను.

3-4 ఆయన దేవుని మహిమయొక్క తేజస్సును, ఆయన తత్వముయొక్క మూర్తిమంతముసైయుండి, తన మహత్తుగల మాటచేత సమస్తమును నిర్వహించుచు, పాపముల విషయములో శుద్ధీకరణము తానే చేసి ... ఉన్నతలోకమందు మహామహుడగు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండెను.

10 మరియు, "ప్రభువా, నీవు ఆదియందు భూమికి పునాది వేసితివి ఆకాశములు కూడ నీ చేతిపనులే

11 అవి నశించును గాని నీవు నిలిచియుందువు అవన్నియు వస్త్రమువలె పాతగిలును

12 ఉత్తరీయమువలె వాటిని మడిచివేతువు అవి వస్త్రమువలె మార్చబడును గాని నీవు ఏకరీతిగానే యున్నావు నీ సంవత్సరములు తరుగవు."

**మీరు స్వంతంగా మననం చేసి లేదా బృందంలో చర్చించి, అప్పుడు ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

- పూర్వకాలంలో దేవుడు పితరులతో (పూర్వీకులు) ఎలా మాట్లాడాడు? ఇప్పుడు మనతో ఎలా మాట్లాడుతున్నాడు?

- ఈ వచనాలనుండి యేసుగురించి ఏం నేర్చుకున్నారు?

- దేవుడు ఈ విశ్వాన్ని సృష్టించినప్పుడు యేసు ఎక్కడ ఉన్నాడు?

WORD UNPACKED

- సమస్తానికి ఆధారభూతుడెవరు? ఎలా?

- యేసు ఇప్పుడెక్కడ ఉన్నాడు?

- భూమికి పునాది వేసినవారెవరు? ఆకాశం ఎవరి చేతిపని?

- భూమ్యాకాశాల్ని ప్రభువు ఏం చేయనున్నాడు?



**మరింత నిశితదృష్టి :** *"వారసుడు " అంటే సాధారణంగా ఒక వ్యక్తి మరణం తర్వాత న్యాయబద్ధంగా అతని ఆస్తిని, స్థాయి లేదా హోదాను వారసత్వంగా పొందే హక్కుదారుడు. ఇక్కడైతే, దేవునికి మరణం ఉండదు గనక ఆయన తన కుమారుడికి వారసత్వాన్ని ఇవ్వలేడనే వాస్తవం విశదం గనక దేవుడు యేసును సమస్తానికి వారసుడుగా నియమించాడు, ఆయన యేసుద్వారా సమస్తాన్ని సృష్టించాడనే వాస్తవం వారి అభేద్యతను సూచిస్తోంది. యేసు తన మహత్తుగల మాటచేత అన్నిటిని నిర్వహిస్తున్నాడని (జరిగిస్తున్నాడని), పాపాలకు తానే శుద్ధీకరణ చేశాడని, తండ్రి కుడిచేతి వైపు కూర్చొని ఉన్నాడని కూడా ఈ వచనాలు తెలియజేస్తున్నాయి. యేసు మూర్తిమత్వం గురించి మరిన్ని విషయాల్ని తదుపరి అధ్యాయాల్లో తెలుసుకుందాం.*

**పరిశోధించండి :**

యోహాను 17:1-5 వచనాలు చదివి ...

- **కుమారుడు, కుమారుని** అనే పదాలతో సహా **యేసుకు** సంబంధించిన రిఫరెన్సులన్నిటికి సిలువ గుర్తు పెట్టండి: †
- అన్ని సర్వనామాలతో సహా, తండ్రియైన **దేవునికి** సంబంధించిన ప్రతి రిఫరెన్సుకు త్రికోణం గుర్తు పెట్టండి:

**యోహాను 17:1-5**

1 యేసు ఈ మాటలు చెప్పి ఆకాశమువైపు కన్నులెత్తి ఇట్లనెను, "తండ్రీ, నా గడియ వచ్చియున్నది.

2 నీ కుమారుడు నిన్ను మహిమపరచునట్లు నీ కుమారుని మహిమపరచుము. నీవు నీ కుమారుని కిచ్చిన వారికందరికిని ఆయన నిత్యజీవము అనుగ్రహించునట్లు సర్వశరీరులమీదను ఆయనకు అధికారమిచ్చితివి.

3 అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసు క్రీస్తు ఎరుగుటయే నిత్యజీవము.

4 చేయుటకు నీవు నాకిచ్చిన పని నేను సంపూర్ణముగా నెరవేర్చి భూమిమీద నిన్ను మహిమపరచితిని.

5 తండ్రీ, లోకము పుట్టకమునుపు నీయొద్ద నాకు ఏ మహిమయుండెనో ఆ మహిమతో నన్ను ఇప్పుడు నీయొద్ద మహిమపరచుము."

**మీరు స్వంతంగా మననం చేసి లేదా బృందంలో చర్చించి, అప్పుడు ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

- ఈ వచనాలనుండి యేసుగురించి ఏం నేర్చుకున్నారు?

- తండ్రియైన దేవునిగురించి ఏం నేర్చుకున్నారు?

- వ.2 లో యేసు, తాను ఏం కలిగి ఉన్నాడని, ఆయనకు దానినెవరు ఇచ్చారని, దానితో ఆయన ఏం చేయనున్నాడని చెబుతున్నాడు?

- వ.3లో ఏది "నిత్యజీవము" అని యేసు చెబుతున్నాడు.

- వ.5లో యేసు తనకు ఏం ఉందనే వాస్తవాంశాన్ని చెబుతున్నాడు? దీనికీ, ఇంతకు మునుపు మనం యేసుగురించి తెలుసుకున్నవాటికి అనురూపం (పొంతన) ఉన్నదా?

## సారాంశం

ఈ అధ్యాయంలో యేసు దేవునికుమారుడని, ఆయనకు "ఇమ్మానుయేలు" (దేవుడు మనకు తోడు) అనే పేరుందని తెలుసుకున్నాం. ఆయన భుజాలమీద రాజ్యభారం (ప్రభుత్వం, రాజ్యపరిపాలన) ఉంటుందని తెలుసుకున్నాం. ఆయనకు "ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త, బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి, సమాధానకర్తయగు అధిపతి అనే నామం ఉంది. ఆయన రాజ్యానికి అపరిమితమైన వృద్ధి మరియు క్షేమం (శాంతి, సమాధానం) ఉంటాయి. ఆయన రాజ్యం నీతిన్యాయాలున్న రాజ్యం. ఆయన శాశ్వతకాలం భూమిని పరిపాలిస్తాడు. శరీరధారియైన వాక్యం ఆదిలో దేవునివద్ద ఉన్నట్టు, ఆయనద్వారానే సమస్తం కలిగినట్టు కూడా చూశాం. "సమస్తమును" అంటే సృష్టించబడినవన్నీ అని అర్థం. ఆయన మహిమాన్వితుడు, కృపాసత్యసంపూర్ణుడు.

యేసు అదృశ్యదేవుని స్వరూపి, దేవుని సృష్టి అంతటికి ముందున్నవాడు. భూలోక పరలోకాల్లో దృశ్యాదృశ్యమైనవన్నీ యేసు ద్వారానే యేసుకొరకు సృష్టించబడ్డాయి. ఆయన అన్నిటికంటె ముందునుండి ఉండి, తన మహత్తుగల మాటచేత సమస్తాన్నీ నిర్వహిస్తున్నాడు. ఆయన పరలోకానికి భూలోకానికి మూలాధారమైనవాడు (పునాదులు వేసినవాడు). విశ్వాంతరాళంలోని కోటానుకోట్ల నక్షత్రాలు పాలపుంతలు ఆయన చేతిపనియే; ఏదో ఒక రోజు ఆయన వాటిని చుట్ట చుట్టిపేస్తాడు. దీనిగురించి మనం ఆయన రెండవ రాకడ అనే చివరి అధ్యాయంలో మరింత సవివరంగా చూస్తాం.

WORD UNPACKED